విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 31, మార్చి 2024 — 8 పేజీలు

ఎండలు బాబోయ్ ఎండలు

తారెత్తిస్తున్న ఉష్ణోగ్రతలు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-తొండూరు : వేసవి రానే వచ్చింది.. ఎండలు భగ్గుమంటున్నాయి.. ఉష్ణోగ్రతలు కూడా రోజురోజుకు అధిక మవుతున్నాయి.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8గంటల నుంచి ఉదయబానుడు సెగలుగక్కుతున్నాడు. ఈ మండు వేసవికి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, చిరువ్యాపారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడే ఇలా ఎండలు మండుతుంటే మున్ముందు మరెంతగా ఉంటాయోనని ప్రజలు ఆందోళనక గురవుతున్నారు. ఎండకాల పూర్తిచేసుకుని మంగారి వర్షాలు వస్తే ఆ తర్వాత వాతావరణం చల్లబడితేకాని ప్రజలకు ఉప శమనం లభించదు. తీవ్రమైన ఎండలకు వ్యవసాయ పనులు సాగించాలంటే అటు రైతులు ఇటు వ్యవసాయ కూలీలు అవస్థలు పడుతున్నారు. ఈ ఎండలు ఎప్పు డెప్పుడు ముగుస్తాయా అంటూ ప్రజలు కోరు కుం టున్నారు. ఈ ఎండలకు సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు వారి పయాణాలు మానుకోవడం శ్రేయస్కకరమని వైద్యులు వెల్లడిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వారు అభిప్రాయపడు

2

బద్వేలు ఆత్మీయ సభ విజయవంతం..టిడిపి శ్రేణుల్లో జోష్

అధినేతకు బద్వేల్, కడప ఎంపీ విజయం కానుక

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ నియోజవర్గ కేంద్రమైన బద్వేల్ చెన్నంపల్లి ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం సాయంత్రం జరిగిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి శ్రేణుల ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండుకుంది. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు భూపేష్ రెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి ఉమ్మడి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రోశన్న లు హాజరయ్యారు. రితిష్ రెడ్డి తన ప్రసంగంలో మాటలు తూటాలు పేల్చడంతో కార్యకర్తలు పెద్దఎత్తున హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. రితీష్ ప్రసంగం వైసీపీ పాలకులపై విరుచుకుపడడం కనిపించింది. బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రోశన్న మాట్లాడుతూ తనను నమ్మి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేతకు బిజెపి,టిడిపి, జనసేన నాయకులకు మరియు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు, యువ నాయకుడు రితీష్ రెడ్డిలకు రుణపడి ఉంటానని చెప్పినారు. అలాగే పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటానని రోశన్న స్పష్టతనిచ్చిన సమయంలో సభ కరతాల ధ్వనులతో మార్మోగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణకు మారుపేరని రితీష్ రెడ్డి లో ఉండే సహజ సిద్ధ మైన ఓర్పు సహనాల్లనుకార్యకర్తలు కూడా పదేపదే చెప్పడం వినిపించింది. సభా ప్రాంగణానికి రితిష్ చేరుకోగానే కార్యకర్తలు ఆయనతో కరచాలనం చేసేందుకు పోటీలు పడడంతో అడుగులు ముందుకు పడేందుకు సమయం పట్టింది. కార్యకర్తల వద్దకు తానే వస్తున్నా నాని రితీష్ చెప్పి అందరి దగ్గరికి వెళ్లి కలియతిరుగుతూ అందర్నీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వక్తులు తమ ప్రసంగాలలో రోశన్న మరియు కడప ఎంపీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యువ నాయకుడు భూపేష్ రెడ్డి కూడావిజయం సాధించి తీరుతారనిచెప్పిన ప్రతిసారి కార్యకర్తలలో పెద్ద ఎత్తున స్పందన లభించింది. మొత్తంగా బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగిందని చెప్పవచ్చు. అలాగే గత కొన్ని రోజులుగా అసెంబ్లీ అభ్యర్థి విషయమై హల్చల్ చేస్తున్న నియోజకవర్గ అభ్యర్థంపై కొనసాగుతున్న గందరగోళానికి ఈ ఆత్మీయ సభ తెరదించినట్లు అయిందని కార్యకర్తలు వక్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి,బిజెపి

2

ములపాకు పథక నీరు..

ఎంపీ కృషితో మైదుకూరు నీటి ఎద్దడి పరిష్కారం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలో నీటి ఎద్దడి అధికమవుతోంది. పెన్నానదిపై నిర్మించిన ములపాకు తాగునీటి పథకం నుండి నీటిసరఫరా కొన్నేళ్లుగా నిలిచిపోయింది. అంటే ములపాకు తాగునీటి పథకం అటకెక్కడమే ములపాకు నీటి పథక నీరు మైదుకూరుకు చేర్చడం వల్ల నీటిఎద్దడిని కొద్దిపాటిగా నివారించవచ్చుననే ఆలోచన మైదుకూరు పురపాలిక ఛైర్మన్ మాచనూరు చంద్రకు తట్టింది. అటకెక్కిన ఈపథకం మళ్లీ పునరుద్ధరిం చబడాలంటే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వల్ల సాధ్యమవుతుందని ఛైర్మన్ భావించారు. మైదుకూరులో నీటి ఎద్దడి గురించి. ములపాక నీటి పథకం గురించి ఈనెల 25న ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి ఛైర్మన్ చంద్ర తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరారు. మైదుకూరు పట్టణ ప్రజల నీటి ఎద్దడి నివారణ చర్యలో భాగంగా ఛైర్మన్ మాచనూరు చంద్ర విన్నపం మేరకు ములపాకు నీటిపథకంకు తక్షణ నిధులు సమకూర్చడమే కాకుండా ఆశాఖాధికారులను ఎంపీ అవినాష్‌రెడ్డి ఆదేశించారు. ఎంపీ ఆదేశాల మేరకు ములపాకు నీటి పథకం లో నీటి సరఫరా మళ్లీ ఆరంభమైంది. శనివారం ఛైర్మన్ మాచనూరు చంద్ర ములపాకు నీటి పథకం ద్వారా మైదుకూరు నీటిని అందించే పనులను పర్యవేక్షించారు. దగ్గరుండి నీటి సరఫరా జరిగేలా చూశారు.

బిజెపి చేతిలో ఐటి, ఈడీ, సిబిఐలు కీలుబొమ్మలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: బిజెపి చేతిలో ఐటి, ఈడీ, సిబిఐ దర్యాప్తు సంస్థలు కీలుబొమ్మలని పీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్‌కు చెందిన రూ.270కోట్లు బ్యాంక్ ఖాతాలను స్తంబింపజేసి అందులో నుంచి రూ.135కోటుల స్వాధీనం చేసుకుందన్నారు. ఇది చాలక మళ్లీ రూ.1823కోట్లు చెల్లించాలని, కాంగ్రెస్‌పార్టీకి రూ.11కోట్లు చెల్లించాలని సీపీఐకి డిమాండ్ నోటీసులు పంపడం అత్యంత దారుణమన్నారు. ఎన్నికల వేళ రాజకీయ్యప్రత్యర్థి పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడమే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. మదీ ప్రభుత్వంపైనియంత్రృత్వ వైపు పయనిస్తుందని ఆయన మండిపడ్డారు. ఆంగ్లేయులనే దేశం నుంచి తరిమిఇకొట్టిన కాంగ్రెస్ బిజెపి ఉడుత ఊపులకు భయపడదన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బిజెపికి గుణపాఠం చెప్పక తప్పదని ఆయన హెచ్చరించారు.

కేడర్ నిర్ణయానికి కట్టుబడతా.. బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట : రాజంపేట నియోజకవర్గం లో తనపై తన కేడర్ చూపుతున్న మమతానురాగాలు వెలకట్టలేనివని, వారు తీసుకునే నిర్ణయానికే కట్టుబడతానని టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి భత్యాల చెంగల రాయుడు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ సీటును సుగవాసి సుబ్రహ్మణ్యం కు కేటాయించడంపై శుక్రవారం నుంచి రాజంపేటలో టిడిపి శ్రేణుల అసమ్మతి సెగలు రగులుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో భత్యాల చెంగలరాయుడు తన కార్యాలయంలో శనివారం కార్యకర్తలు, అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ సుగవాసికి సీటు రాకుంటే ఆయనను బుజ్జగించుకోవాలి గానీ.. తన సీటును ఆయనకు కేటాయించడం ఏంటని చంద్రబాబు నాయుడు ను సూటిగా ప్రశ్నించారు. నెత్తిన బంగారు కిరీటం పెట్టి బ్రతిమాలినా తనకు ఎమ్మెల్యే సీటు తప్ప మరేమీ అవసరం లేదని తేల్చి చెప్పారు. ఐదేళ్లపాటు కష్ట కాలంలో తన దగ్గర పని చేయించుకుని చివరి నిమిషంలో తనకు టికెట్ నిరాకరించడానికి కారణాలేంటో తెలపాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్

కుమార్ రెడ్డి తొందరపడొద్దని చరవాణి ద్వారా సంప్రదించినట్లు తెలిపారు. అలాగే షర్మిల, సతీష్ రెడ్డిలు సైతం తనతో చరవాణి ద్వారా పదేపదే సంప్రదింపులకు ప్రయత్నం చేస్తున్నా రని, తన బలము, బలహీనత తన కేడరేనని.. వారి నిర్ణయం మేరకు ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులు బత్యాల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే తమ ప్రాణాలు అడ్డుపెట్టి అయినా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఒక్కసారిగా మూకుమ్మడిగా నినాదాలు చేశారు. అయితే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా లేదా అధిష్టానం ఆదేశాలను పాటిస్తారా అన్నది వేచి చూడాలి.

ఎండలు బాబోయ్ ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

తున్నారు. ముఖ్యంగా వేసవిలో వడదెబ్బ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభంకావడంతో అటు రాజకీయ నాయకులు, అభ్యర్థులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున ఎండలు ముగిసే వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

టిడిపి శ్రేణుల్లో జోష్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా పార్లమెంట్ సభ్యులు బొమ్మల సుబ్బరాయుడు, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, రమేష్, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, శివయ్య స్వామి, సీనియర్ నాయకులు కే వి సుబ్బారెడ్డి, నియోజకవర్గంలో ఏడు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఆగడాలను సాగనివ్వం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిచర్ల మస్తాన్ రెడ్డి

విశాలాంధ్ర-గుర్రంకొండ : బిజెపి అరాచక పాల నుంచి దేశాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్క పౌరుల పైన ఉందని మస్తాన్ రెడ్డి విజయవాడలో జరిగిన షర్మిల దీక్షలు పాల్గొని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి నిరంకుశ పరిపాలన సాగనంపాలని దేశంలో బిజెపి ప్రభుత్వం అరాచకాలను అడ్డుకట్ట వేయాలని ప్రతిపక్షాలను టార్గెట్ చేసి మరో మారు అధికారులు రావాలని ప్రయత్నిస్తుందని .మచ్చలేని ఢిల్లీ ముఖ్యమంత్రిని కేజ్రీవాల్ అరెస్టు చేసి బిజెపి యొక్క నిరంకుత్వాన్ని చాటుకుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 1800 కోట్ల ఎల్రక్టికల్ బాండ్లను ఈడి నిలిపివేసిందని. బిజెపికి వచ్చిన అనేక కోట్లను వాడుకొనుటకు ఎలా. రాష్ట్రంలో షర్మిల రావడంతో కాంగ్రెస్ పార్టీలో ఒక ఉత్తేజపరమైన తేజస్వం కనపడుతుందన్నారు. అనేకమంది నాయకులు నాయకులు కాంగ్రెస్ పార్టీతోనే గుర్తింపు వచ్చారని తల్లిపాలు తాగి తల్లిని మరిచిన నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మరో మారు ఇండియా కూటమిని మరియు షర్మిల మను ఆశీర్వదించాలని కోరారు.

ఇండియా కూటమిని గెలిపించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర-పీలేరు: దేశంలో అధికారంలో ఉన్న బీజేపీతో పాటు ఎన్డీఏ కూటమిలో బీజేపీకి తొత్తులుగా ఉన్న పార్టీలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు కోరారు. శనివారం పీలేరు సీపీఐ కార్యాలయంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయలేని బిజెపితో టిడిపి జనసేన,పార్టీలు అంటకాగడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2004 నుంచి 2019 వరకు రాహువు, 2019 నుంచి 2024 వరకు కేతువులు రాష్ట్రాన్ని పాలించాయని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో రాష్ట్ర అభివఅద్ధి వెనకబడి ఉందన్నారు. అభివృద్ధి వెనకపడటానికి కారణం తాము కాదంటూ టిడిపి, వైసిపి పార్టీలు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదని, పరిశ్రమల పేరుతో రెండున్నర లక్షల ఎకరాలను సేకరించి కాజేశారని ఆరోపించారు. ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో విద్యుత్ కాంట్రాక్ట్ పేరుతో వైసిపి దోచుకుందని ఆరోపిస్తున్న టిడిపికి %ౌ% షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి రూ.40 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఉన్న రాఘవరెడ్డికి బిజెపి టికెట్ను కేటాయించి తర్వాత ఆయనకు కొడుకుకు టికెట్ ఎందుకు కేటాయించారో చెప్పాలన్నారు. రామచంద్ర రెడ్డి అప్రూవల్ గా మారి రూ.55 వేల కోట్లు బిజెపికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడినవారికి, భారీ మొత్తంలో డబ్బులు ఇస్తున్నవారికి బిజెపి టికెట్లు కేటాయిస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రం డ్రగ్ మాఫియాగా తయారైందన్నారు. రూ 50 వేల కోట్ల కొకైన్ బ్రెజిల్ నుంచి విశాఖపట్నంకు వచ్చిందని ఇది టిడిపి దని వైసిపి, వైసిపిది అని టిడిపి పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రాన్ని డ్రగ్ మాఫియాగా మార్చారని విమర్శించారు. యువత పరిస్థితి ఏంటి అని ఆలోచన చేయని పార్టీలు వారిని మత్తులోకి దించి ఎందుకూ పనికిరాకుండా వారి జీవితాలను నాశనం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. పోస్టర్లు అంటించడానికి, పార్టీ కార్యాలయాలపై జెండాలు పెట్టుకోవడానికి ఆంక్షలుపెట్టే ఎన్నికల సంఘం %ౌ% వేల కోట్ల రూపాయల పంపిణీకి సిద్ధమైతే మీ కళ్ళు కనిపించట్లేదా ? ” అని విమర్శించారు. ఇప్పటికే వాలంటరీలకు, సచివాలయ ఉద్యోగులకు, మహిళలకు భారీ మొత్తంలో చీరలను గిఫ్టులుగా పంచారని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి వాటిని నిలువరించాలని కోరారు. అధికార పార్టీ ప్రతిపక్షాలను స్వేచ్ఛగా వదిలేసి ప్రజాస్వామ్యబద్ధంగా మెసులుకునే వామపక్ష పార్టీలపైనే ఆంక్షలు ఎందుకు పెడతారని ప్రశ్నించారు. సిపిఎం, సిపిఐ పరస్పర సీట్లు సర్దుబాటు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుగుతున్నాయని, ఇండియా కూటములలో భాగంగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో సమస్యలపై గొంతు ఎత్తాలంటే వామపక్షాలు గెలవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, ప్రజలంతా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో పేదలకు ఇంటి స్థలాలు కోసం కేటాయించిన లేవుట్లలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని పత్రికలు కోడై కూస్తున్న చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు అక్రమ దారులపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.వైసీపీ అయాంలో నియోజకవర్గంలో ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా చెరువులు కుంటలు ఆక్రమణలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి అన్ని రకాలుగా అన్యాయం చేసిన ఈ జిల్లాలో బీజేపీని ఓడించాలని ఓటర్లను కోరారుఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్, సహాయకార్యదర్శినరసింహులు, శ్రీనివాసులు,వెంకటరమణ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై 624 ఫిర్యాదులకు 602 పరిష్కారం

రూ. 79.54 లక్షల విలువైన నగదు, లిక్కర్, సీజ్ :జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

విశాలాంధ్ర- రాయచోటి: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 624 ఫిర్యాదులు అందగా.. 602 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా.. ఇప్పటివరకు మొత్తం 624 ఫిర్యాదులు అందగా.. 602 ఫిర్యాదులను పరిష్కరించగా 22 ప్రగతి లో ఉన్నాయి. వివరాలు :సి విజిల్ ద్వారా 96 ఫిర్యాదులు అందగా.. 96 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.ప్రింట్ మీడియా ద్వారా 55 ఫిర్యాదులు అందగా.. 54 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 01 ప్రగతిలో ఉన్నది.కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 16 ఫిర్యాదులు అందగా.. 12 ఫిర్యాదులను పరిష్కరించగా, 04 ప్రగతిలో ఉన్నాయి.డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 10 ఫిర్యాదులు అందగా.. 10 పరిష్కరించడం జరిగింది.ఎన్.జి.పి.ఎస్.(1950) ద్వారా 80 ఫిర్యాదులు అందగా.. 80 పరిష్కరించడం జరిగింది.ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 337 ఫిర్యాదులు అందగా 328 పరిష్కరించడం జరిగింది. 09 ప్రగతిలో ఉన్నాయి.ఆఫ్ లైన్ ద్వారా 30 ఫిర్యాదులు అందగా... 22 పరిష్కరించగా 08 ప్రగతిలో ఉన్నవి.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (30-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.79.54 లక్షల విలువైన నగదు, వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.42.24 లక్షల మేర నగదు, రూ.17.89 లక్షల విలువైన లిక్కర్, రూ.1.40 లక్షల విలువైన గంజాయి, రూ. 18.00 లక్షల విలువైన బంగారు, వెండి మరియు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే ఎంసిసి అతిక్రమణల క్రింద 07 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేశారు.మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2024 వ సం. మే 13 వ తేదీన జరిగే పార్లమెంటు, సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాజ శ్రీ జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టరు, అన్నమయ్య జిల్లా వారి ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా, 125 - రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నందు పి.ఓ /ఏ.పి.ఓ లకు జరుగు మొదట విడత ట్రైనింగ్ శిక్షణ తరగతులు ఈ రోజు రాజంపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు శ్రీ యుత రిటర్నింగ్ అధికారి, 125 - రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వారు 469 మంది %ూ% లకు %ూూ% లకు రెండు విడతలగా అనగా ఉదయము 235 మందికి మధ్యాహ్నం 234 మందికి శిక్షణ ఇవ్వటం జరిగినది. శిక్షణకు ఉదయము 235 మందికి గాను 212 మంది, మధ్యాహ్నం 234 మందికి గాను 209 మంది హాజరుకావడం జరిగినది. ముందుగా పి.ఓ /ఏ.పి.ఓ లకు పోలింగ్ సంబందించిన పోలింగ్ హ్యాండ్ బుక్ మరియు మెటీరియల్ అందజేశారు. పి. ఓ /ఏ. పి . ఓ లకు ముందుగా శిక్షణ పొందియున్న వారిచేత నిపులంగా శిక్షణ ఇచ్చారు. తదుపరి పి. ఓ /ఏ . పి . ఓ లు ఎన్నికల ముందురోజు, ఎన్నికల రోజు మరియు ఎన్నికలు పూర్తి అగు తక్షణమే చేయవలిసిన విధులను, వీరికి వీడియో ద్వారా ప్రచురింపచేసి, మాస్టర్ ట్రైనర్స్ ద్వారా క్షుణ్ణంగా వివరించడమైనది. తదుపరి వివరణా%శీ%తరం %జుఐవీ% ఆపరేటింగ్ విదానము భౌతికంగా పి. ఓ /ఏ.పి.ఓ ల చే చేయించడమైనది. లి సదరు శిక్షణా కార్యక్రమమును శ్రీయుత జిల్లా రెవెన్యూ అధికారి, అన్నమయ్య జిల్లా వారు పర్యవేక్షించు పి. ఓ /ఏ . పి . ఓ ల కు తగు సూచనలు ఇచ్చారు.

ప్రజా గళం కార్యక్రమానికి బయలుదేరిన యువత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రొద్దుటూరు పట్టణములో జరుగుతున్న ప్రజా గళం సభకు ఆర్ఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కడప నగరం మైదుకూరు నియోజవర్గం నుంచి ప్రొద్దుటూరుకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే కడప ఉక్కు పరిశ్రమ పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాలలో పరిశ్రమలు రాక నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక పూర్తిగా నిరాశ చెంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు మంచి భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అది సాధ్యమవుతుంది అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధి చెందాలన్నా, చిన్న పెద్ద పరిశ్రమలు రావాలన్నా ఐటీ రంగం అభివృద్ధి చెందాలన్నా, అది ఒక చంద్రబాబుతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడానికి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, రాజేష్, నాయుడు, దినేష్, అయ్యప్ప, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మైదుకూరు వైసీపీ నేతలు

విశాలాంధ్ర - మైదుకూరు : తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మైదుకూరు నియోజకవర్గంకు చెందిన పలువురు వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరుకు విచ్చేసిన చంద్రబాబునాయుడును మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మాజీ జడ్పీటీసీ ఇరగంరెడ్డి గోవిందరెడ్డి, చాపాడు మండలం నక్కలదిన్నెకు చెందిన శెట్టిపల్లె సిద్దారెడ్డి, శెట్టిపల్లె నారాయణరెడ్డి, శెట్టిపల్లె నాగేశ్వరరెడ్డి, శెట్టిపల్లె నందకిశోర్ రెడ్డి, వర్గీయులు, అదే మండలం తప్పెట ఓబాయపల్లెకు చెందిన లింగారెడ్డి, మానందిరెడ్డి, లింగారెడ్డి నాగేశ్వరరెడ్డి, రాజా తదితరులను చంద్రబాబునాయుడుతో పచ్చకండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి చేర్పించారు.

ఏసీబీ అధికారులకు చిక్కిన వీఆర్ ఓ

విశాలాంధ్ర- కె.వి.పల్లె :అన్నమయ్య జిల్లా పరిధిలోని కె.వి పల్లి మండలం సొరకాయలపేట గ్రామ వీఆర్ఓ ఎల్లయ్య శనివారం ఏసీబీ అధికారులకు చిక్కాడు.రైతుకు పాసుబుక్ మంజూరు కోసం రైతు వద్ద నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

అధిష్టానం ఆదేశాల మేరకే పనిచేస్తా మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల బాష

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆదేశాల మేరకు పనిచేస్తానని కొన్ని అనివార్య కారణాల వలన టిక్కెట్ మారిపోయిందని ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల బాష అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఒంట మిట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వలన అనివార్య కారణాల వలన బీసీఆర్‌కు టిక్కెట్ రాలేకపోయిందని ఇది బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. అయిన పార్టీ కోసం అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యంకు మొగ్గుచూపడం వలన ఆయన గెలుపుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల ద్రోహి అని మైనార్టీలకు ఎలాంటి సాయం చేయలేదని గతంలో చంద్రబాబు చేసిన పథకాలనే ఈయన తొలగించాడని చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా పెడితే రంజాన్ తోఫా తీసేసినాడు జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడు షాదీ ముబారక్ పెడితే జగన్‌మోహన్‌రెడ్డి షాదీముబారక్ తొలగించాడని ఆయనఅన్నారు. అలాగే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వంలో మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ఉనిందని మైనార్టీ కార్పొరేషన్ వలన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి దొరికేదని దాని ద్వారా వారు లబ్ది పొంది వారి కుటుంబాలను బాగా ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మైనార్టీ కార్పొరేషన్‌ను ఖాళీ చేసి మైనార్టీ సోదరులకు కుచ్చుటోపీ పెట్టారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని తిరిగి గెలిపించుకుంటే శంకరగిరి మాన్యాలే మనకు అని ఆయన జోష్యం చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుందని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ముస్లింలకు ఎవరికీ ఎలాంటి నష్టం జరగలేదన్నారు. ఇప్పుడు కూడా బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వలన మైనార్టీలకు ఎలాంటి నష్టం లేదని మైనార్టీ సోదరులందరు ఎడ్యుకేషన్ వలన తెలివి పెంచుకున్నారని జగన్‌మోహన్‌రెడ్డి మాటలు ఎవరు వినరని ఎన్‌డీఏ కూటమి విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. రాజంపేటలో అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం 30వేల మెజారిటీతో గెలుస్తాడని అలాగే రాజంపేట బీజేపీ అభ్యర్థి మన మాజీ ముఖ్యమంత్రి సమాఖ్య ఆంధ్ర పోరాట యోధుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తాడని ఆయన జోష్యం చెప్పారు. ఎవరు అపోహలకు పోకుండా ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించుకోవాలని మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలా కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోదీ ప్రధాని కావాలా బత్యాల చెంగల్‌రాయుడుకి టీటీడీ చైర్మన్ ఇవ్వాలని ఆయన భక్తిపరుడు. ఆధ్యాత్మిక చింతన ఇచ్చి ఇలాంటి వ్యక్తులను టీడీపీ పోగొట్టుకోకుండా దేశంలోనే గౌరవ పదవి అయిన టీటీడీ చైర్మన్ బత్యాల చెంగల్‌రాయుడుకు చంద్రబాబు ప్రకటించి సముచిత న్యాయం చేయాలని మంటపంపల్లె ఎంపీటీసీ సుం కేసుల బాష అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కోనేటి శెట్టి రవిశంకర్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు మంటపంపల్లె మాజీ సర్పంచ్ దొడ్డి నారాయణ పాల్గొన్నారు.

287 పరిష్కారం, రూ.1,31,80,100 ల నగదు, రూ.62,13,149 ల విలువైన లిక్కర్‌సీజ్

విశాలాంధ్ర-కడప : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 292 ఫిర్యాదులు అందగా.. 287 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేశారు. మొత్తం 292 ఫిర్యాదులు అందగా.. 287 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 5 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 61 ఫిర్యాదులు అందగా.. 59 ఫిర్యాదులను పరిష్కరించారు.. 2 ప్రోగ్రెస్ లోవున్నాయి. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 40 ఫిర్యాదులు అందగా.. 40 ఫిర్యాదులను పరిష్కరించారు.డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 1 పరిష్కరించబడగా 3 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఎన్. జి.పి.ఎస్.(1950) ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కరించారు. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 153 ఫిర్యాదులు అందగా 153 పరిష్కరించడం జరిగింది. సోసియల్ మీడియా ద్వారా 21 ఫిర్యాదులు అందగా... 19 పరిష్కరమవ్వగా 2 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (30-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.1,31,80,100 ల మేర నగదు, రూ.62,13,149 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 262 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది.

రైతులకు 7 గంటల కరెంటును అందించాలి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక. విద్యుత్ కార్యాలయంలో తెలుగుదేశం తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డిలు శనివారం విద్యుత్ ఏఈ చాంద్‌భాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటును 7 గంటల నుండి 4 గంటలకు తగ్గించిన అన్నారు. గత నాలుగు రోజులుగా పెన్నా నది పరివాహక ప్రాంతములో రైతులకు ఇస్తున్న 7 గంటల కరెంటును 4 గంటలకు తగ్గించి ఇవ్వడం సంబూరుతో పాటు వాళ్ళు గ్రామాల రైతు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కడపకి మంచి నీరు ఇవ్వడం కోసం అర్ధాంతరంగా జీవోను తీసుకురావడం సమంజసం కాదని, 3 నెలల క్రితమే రైతులకు సమాచారం అందించి వుంటే పంటలు సాగుచేసే వారు కాదని, పంటలు కీలక దశలో వున్న సమయములో కరెంటును 4 గంటలకు తగ్గించడం న్యాయం కాదని అన్నారు. పంట పండి సరైన సకాలంలో ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల యొక్క ఇబ్బందులను అధికారులు అర్థం చేసుకొని ముందు ఇస్తున్న 7 గంటల కరెంటును తిరిగి ఇవ్వాలని, లేకపోతే రైతులు పూర్తిగా నష్టపోతారని, నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు దాహార్తి తీర్చడమే ఎంతో పుణ్యకార్యం..జీఎన్ భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడమే ఎంతో మహాపుణ్యకార్యమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షుడు జీఎన్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం శుద్ధి నీటి కేంద్రాన్ని జీవై కాంప్లెక్స్‌లో జీవై అన్వేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో గొప్ప విషయమని త్రాగునీటిని వ్యాపారంగా మలుచుకునే ఈరోజుల్లో ఉచితంగా ప్రజలకు శుద్ధిజలాన్ని అందించడం శుభపరిణామమన్నారు. చెన్నూరు కొత్త రోడ్డు నుండి ఊరులోకి వెళ్లే దారిలో ప్రజలకు దాహార్తి తీర్చుకునే జలకేంద్రాలు ఎక్కడా లేవని అలాంటి పరిణామంలో దాదాపు పెద్ద మొత్తంలో ఖర్చు చేసి మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రజలు హర్షించడం జరుగుతుందన్నారు. మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మంచినీటి శుద్ధినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జీవై అన్వేష్‌రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవై కాంప్లెక్స్ నిర్వాహకులు జివై అన్వేష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, దుకాణ యజమానులు పాల్గొన్నారు.

సుగవాసిని కలిసిన ఒంటిమిట్ట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బెబ్బులి రాయుడు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం టికెట్ దక్కించుకోవడంపై ఆయనకు మద్దతుగా ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బెబ్బులి రాయుడు సుగవాసి సుబ్రహ్మణ్యం కలిసి పూలమాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ 2024లో జరిగే ఎన్నికలకు భారీ ఎత్తున గెలుపు కోసం సన్నాహాలు చేస్తుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విజయ డంక మోగించడం ఖాయమని సుగవాసి బాలసుబ్రమణ్యం అత్యధిక మెజారిటీతో గెలిపించడం పార్టీ నేతల అందరిపై ఉందని బెబ్బులి రాయుడు అన్నారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలసి తనకు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపేందుకు సోమవారం నుండి కలవడం జరుగుతుందని తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తూ పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులను ఎల్లవేళలా తోడు ఉంటానని రాబోయే ఎన్నికలలో తమకు పూర్తి మద్దతు తెలిపి పార్టీ అభివృద్ధి కోసం గెలుపు కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు.

బాబు గ్యారెంటీ- భవిష్యత్తు గ్యారంటీ

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకుడు పుత్తా చైతన్య రెడ్డిలు అన్నారు. బాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని తెలుగుదేశం వార్డు కౌన్సిలర్12.13. బాబు రఫీ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు పై వివరిస్తూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వం సాధ్యమని అనిప్రజలకు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండిననా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీరూ. 15 వేల తల్లికి వందనం కింద జమాచేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి రూ. 20 వేల రైతుల ఖాతాల కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. జనసేన పార్టీ ఇంచార్జ్ ఇంద్ర రెడ్డి వేణుగోపాల్ రెడ్డి నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షుడు. వాసుదేవ రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా వాణిజ్య విభాగ నాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి రైతు నిజగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజకవర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి నబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ ఫక్రుద్దీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కమలాపురం : పంచాయతీ పరిధిలోని ఐదో వార్డులో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి తనయు డాక్టర్ రామ్యతా రెడ్డి హాజరయ్యారు. ఐదో వార్డులోని ప్రతి ఇంటి తలుపు తట్టి వైఎస్ఆర్సిపి సంక్షేమ పథకాలను వివరించారు నియోజకవర్గంలో తన తండ్రి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని వివరించారు. మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు కోసం త్వరలో జరిగే సాధారణ ఎన్నికలలో ఎంపీ ఎమ్మెల్యే పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డి. పి రవిరెడ్డిల ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి లో భాగంగా 50 ఇళ్లకు వాలంటరీ ఏర్పాటు గ్రామ వార్డు సచివాలయాలు ఆర్.బి.కె ద్వారా నాణ్యతమైన ఎరువులు పురుగుల మందులు రైతులకు మద్దతు ధర అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటే వేయండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి. మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్రెడ్డి డిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షుడు రాజుపాలెం సుబ్బారెడ్డి పట్టణ కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి రాష్ట్ర నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి మొహమ్మద్ సాదిక్ నారద మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాల్ వర్క్ బోర్డు సభ్యుడు షావలి నగర కో-ఆపరేటివ్ సభ్యుడు అంబటి సురేష్ వాట్ కౌన్సిలర్ రాజోలు నిఖిల్ రెడ్డి ఆర్ వి ఎన్ ఆర్ సతీష్ కుమార్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై కేసు నమోదు చేయాలి: సిహెచ్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు నాయుడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కడప కొత్త బస్టాండ్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబన్లుతో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్‌ని అసెంబ్లీకి పంపాలని చూడటం వైయస్ జగన్ తప్పా....అంటే చంద్రబాబు ఇచ్చినట్లు కోట్ల రూపాయలు డబ్బు తీసుకుని ధనికులనే చట్ట సభలకు పంపాలా అని ప్రశ్నించారు. పొట్టకూటి కోసం డ్రైవర్ వృత్తిని చేపడితే ...టిప్పర్ డ్రైవర్ కు టిక్కెట్టు ఇచ్చారు అంటూ అవహేళన చేయడం చంద్రబాబుకే చెల్లింది. ప్రజాసేవ చేయాలనే తలంపు ఉంది.దాంతో వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరి కష్టపడి గుర్తింపు తెచ్చుకున్నాడు అంటే అతనికి సీటు ఇవ్వకూడదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు కె. బాబు, నగర ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మి నారాయణ, కార్పొరేటర్లు కె. బాబు, త్యాగరాజు, చెన్నయ్య, బండి ప్రసాద్, రాజా జిల్లా అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు మల్లూరి. జాషువ, శివా నాయక్, వేణుగోపాల్ నాయక్ నగర అధ్యక్షులు ఎ1 నాగరాజు, విజయకిశోర్, సీహెచ్ సునీల్, సాయి బాబా, డేవిడ్, సందీప్ రెడ్డి, మరియు జిల్లా, నగర నాయకులు జయచంద్రా రెడ్డి, రాంమోహన్ రెడ్డి, మధు, సంపత్ కుమార్, రవి, మనోజ్, ఇలియస్, పవర్ అల్తాఫ్, మనోజ్, రమేష్ రెడ్డి, అలీ, అంజి, డేవిడ్, నాగ మాల్లారెడ్డి, రమేష్ మరియు మహిళా నాయకురాలు చైతల్య, విజయకుమారి, తులసమ్మ, శివమ్మా తదితరులు పాల్గొన్నారు.

ఎంపి,ఎమ్మెల్యే ను గెలిపించాలని విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులును అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్న రుణం తీర్చుకుందామని విస్తృత ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే శనివారం భక్తాంజనేయ స్వామి ఆలయంలో,వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యేతో పాటు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రచారానికి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ఎంపిటిసి లు రౌఫ్, ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి, భూంపల్లి నాగరాజ, వైస్ కరీముల్లా, మహమ్మద్ ఆజాద్, కుంభా రమణ, తదితరులు ధర్మాపురం, తోటిళ్లు తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.

పేద మహిళలకు వరం మహాలక్ష్మి పథకం

విశాలాంధ్ర-పులివెందుల: కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న మహాలక్ష్మి పథకం పేద మహిళలకు ఒక వరమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయకమిటీ సభ్యులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండల అగ్రహారం పరిధిలోని ఎస్సీ కాలనీని శనివారం వారు సందర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయనున్న మేనిఫెస్టో గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు, సీపీపీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆదేశాల మేరకు తాము నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఏడాదికి లక్ష రూపాయల చొప్పున పేద మహిళలకు ఆర్థికసాయం అందించడమే మహాలక్ష్మి పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. కాంగ్రెస్ పథకాల వల్ల ప్రజలు కూడా ఆరక్షిలవుతున్నారని వెల్లడించారు. రాబోవు ఎన్నికలల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కృషి చేస్తామని తెలిపారు.

వైసిపి జిల్లా సెక్రటరిగా హరికృష్ణ

విశాలాంధ్ర-పులివెందుల : వైసీపీ జిల్లా సెక్రటరిగా పులివెందులకు చెందిన బలిజ సంఘం ఉపాధ్యక్షుడు తోటంశెట్టి హరికృష్ణ నియమితులయ్యారు. ఆ మేరకు పట్టణంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను ఆయన అందుకున్నారు. హరికృష్ణ మాట్లాడుతూ తనపై వైసీపీ అధిష్ఠానం అప్పటించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డ, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, దేవిరెడ్డి శంకర్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్‌సప్లై డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గోటూరు చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచు వీరలింగేశ్వరరెడ్డి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం నందిపల్లి మాజీ సర్పంచు వీరలింగేశ్వరరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ కండువాకప్పుకున్నారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వీరలింగేశ్వరరెడ్డిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీనిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, జల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

విశాలాంధ్ర-కొండాపురం: మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కొండాపురం సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని కొండాపురం, తిమ్మాపురం, వెంకయ్యకాల్వ గ్రామాల్లో ఫ్యాక్షన్ జోన్ సీఐ నారాయణ యాదవ్, ఎస్బీ సీఐ జితేంద్ర కుమార్, ఎస్ఐ దేవేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు, స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎవ్వరూ పంతాలు పట్టింపులకు పోకుండా ప్రశాంత ఎన్నికలను కోరుకోవాలని కోరారు. కేవలం ఎన్నికలను రాజకీయ కోణంలో చూడాలే తప్ప వ్యక్తిగతంగా తీసుకొని ఇబ్బందులకు గురికావద్దని తెలియజేశారు. ఏదైన గ్రామాల్లో సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో అభ్యంతకర పోస్టులు పెట్టరాదని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఏదైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వతంత్ర న్యాయవ్యవస్థపై బిజెపి ప్రభుత్వ నియంతృత్వం

ఏపీసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎలక్టోరల్ బాండ్ల కుంభకోణం భయం భారతీయ జనతా పార్టీని వణికిస్తోందని, ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ జోస్యం చెప్పారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రపంచస్థాయిలో ఎలక్టోరల్ బాండ్ల అవినీతి కుంభ కోణం బహిర్గతమైనప్పటినుండి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెన్నుల్లో వణుకు పుట్టిందన్నారు. ఆనాటి నుండి లోక్సభ ఎన్నికల్లో ఓటమి తప్పదని ప్రతిపక్ష పార్టీల నేతలను అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ పరిణామాల అనం తరం న్యాయవ్యవస్థను, దేశంలోని ప్రజా స్వామ్యాన్ని ఉద్దేశపూర్వ కంగా దుష్ప్రచారం చేస్తూ న్యాయవ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లేలా మాట్లాడటం ప్రచారం చేయటం చేస్తున్నట్లు సుమారు 600 మంది న్యాయవాదులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడు కు ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారని తెలిపారు. దీనిపై వెంటనే స్పందిం చిన ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై అపద్ధపు విమర్శలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇదంతా చేయిస్తోందని అబద్ధపు ఆరోప ణలు చేశారన్నారు. కాగా ఈ ఫిర్యాదులో న్యాయ వాదులు ఎవరి పేరు, పార్టీల పేరు ఫిర్యాదులో చెప్పక పోయి నప్పటికీ, దీనిపై ఉలిక్కిపడిన మోడీ స్వయంగా కాంగ్రెస్ పార్టీపై బురద చల్లేం దుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. సుప్రీం కోర్టు బిజెపి అమలు చేస్తున్న ఎలక్టోరల్ బాం డ్లపై వాటిని అవినీతి బాండ్లుగా, రాజ్యాంగ వ్యతిరేక చట్టంగా రద్దు చేసిం దన్నారు. ఆనాటి నుం డి ప్రధాని నరేంద్ర మోడీలో ఓటమి భయం పట్టుకుందన్నారు. ఈ అవినీతి బాండ్ల ద్వారా భారతీయ జనతా పార్టీ సుమారు 8, 225 కోట్ల రూపాయల మేర అవినీతి సొమ్మును వివిధ కంపెనీల ద్వారా వసూలు చేసిందన్నారు. ఫలితంగా లోక్సభ ఎన్నికల్లో బిజెపికి ఘోరపరాజయం తప్ప దన్నారు.ఈ సమావేశంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకట రమణారెడ్డి, ఓబిసి జిల్లా చైర్మన్ కులయప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళానికి జాకీర్ మిత్రబృందం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం యాత్ర సంధర్భంగా బేపారి జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం పెద్దఎత్తున పుట్టపర్తి సర్కిల్‌కు బయలుదేరి వెళ్లారు.

దివ్యాంగులకు రంజాన్ తోఫా పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్‌థెరిస్సా దివ్యాం గుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ దివ్యాం గులకు రంజాన్ తోఫాను అందించారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద హిందువులు, ముస్లిం ఏ ఒక్కరు డబ్బు లేని కారణంగా ఈ వేడుకకు దూరం కాకూడదని గొప్ప మనస్సుతో ఆలోచించి దివ్యాంగుల కుటుంబాలకు చేయూత అందించడం జరిగిందన్నారు.

ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి-ఎన్నికల అధికారి మురళీమోహన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పిం చాలని 18సంవత్సరాల నుండి యువతీ యువకులకు ఓటు హక్కు ను కల్పించాలని, గ్రామీణ ప్రాం తాలలో మంచానికే పరిమితమైన వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యే కంగా ఓటు హక్కును కల్పించాలని, డబుల్ ఎంట్రీ గుర్తించాలని బీఎల్‌వోలకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మైదుకూరు క్లస్టర్ ఎన్నికల అధికారి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ యువకులు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలు, మంచినీరు సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బిఎల్ఓలు డబల్‌ఎంట్రీలను గుర్తిం చి వేగవతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి శివమల్లేశ్వరప్ప, ఎన్నికల క్లస్టర్ అధికారులు పుల్లయ్య, ప్రవీణ్, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి,నీటి పన్నులు చెల్లించండి

విశాలాంధ్ర- రాయచోటి టౌన్:పట్టణ పరిధిలోని ప్రజలు మున్సిపాలిటీ కి చెల్లించాల్సిన ఇంటి,నీటి, ఖాళీ జాగా పన్నులు సకా లంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ వాసుబాబు ప్రజలను కోరారు. పట్టణంలో వివిధ సచివాలయ పరిధిలో జరుగుతున్న ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,సచివాలయ సిబ్బందితో కలసి ఆయన పరిశీలిం చారు. అధిక బకాయిలు ఉన్న ఇంటి, దుకాణ యజమానులతో ఆయన మాట్లాడారు. అధిక బకాయిదారులు వడ్డీ మినహాంపుతో చెల్లించేందుకు రేపు ఒక్క దినం మాత్రమే అవకాశం ఉందని, ఏప్రిల్ 1 నుండి వడ్డీతో సహా చెల్లించవలసి వస్తుందని వివరిం చారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఇంటి పన్నుల వసూళ్లలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఇంచార్జి రెవెన్యూ అధికారి మాసుమ్బాషా,జూనియర్ అసిస్టెంట్ సుబ్బారాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరునాళలో లయన్స్‌క్లబ్ అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: మండల పరిధిలోని యం డపల్లి పంచాయితీ రామి రెడ్డి గారిపల్లిలో లక్ష్మీనర సింహాస్వామి తిరునాళ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ప్రతి ఏడాది తిరునాళ సందర్భంగా ఆలయం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ రెడ్డి తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిచంద్ర, బాలకృష్ణారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

సుజికి షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మైదుకూరు రోడ్డులో సుజుకి మోటార్ సైకిల్ షోరూంను ఖాజా ఆటో మోటార్స్ మేనే జింగ్ డైరెక్టర్ సయ్యద్ మహ మ్మద్ సుహేల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుజుకి మోటార్ సైకిల్ షోరూం 2006లో కడపలో పెట్టామని, కడప నగరంలోనే 2 బ్రాంచ్‌ల ద్వారా మోటార్ సైకిళ్ల అమ్మకాలు చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరులో బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 150మోటార్ సైకిల్స్ అమ్మాలన్న టార్గెట్‌తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్స్ మరియు ఆసిస్ 125, యువతకు జి.స్టార్ వాహనాలు అందుబాటులో ఉం చామన్నారు. ప్రారంభించిన సంధర్భంగా వాహనాలు కొనుగోలు పై రూ.5500 డిస్కౌంట్‌ను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అర్షద్ ఖాన్, జనరల్ మేనేజర్(సర్వీసు), వెంకటేషన్, రీజనల్ మేనేజర్(సేల్స్) శివరామకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్(సేల్స్) శివప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్(సర్వీసు) రమణబాబు, బీఎం అబ్దుల్, కడప జీఎం మహేంద్ర,షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

ఈ చెక్‌పోస్టులో తనిఖీలు లేవు

విశాలాంధ్ర–రామసముద్రం: ఎన్నికల నియమావళి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చిన తర్వాత కర్ణాటక సరిహద్దులోని అన్ని దారుల్లోనూ ఎన్నికల కమిషన్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేసింది. రామసముద్రం మండల పరిధిలో ఆల్లేపల్లి వద్ద చెక్ పోస్ట్ అనప్పల్లె వద్ద గుట్టపాలెం అలాగే చొక్కాండ్లపల్లి వద్ద చెక్పోస్ట్ లను ఏర్పాటు చేసి పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తు న్నారు. అయితే గజ్జి గంగనపల్లి వద్ద గతంలో చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. కర్ణాటక నుండి రహదారిలా అక్రమార్కులకు మారింది అయితే ఇక్కడచెక్ పోస్ట్ ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం అక్రమార్కుల పాలిట వరంలా మారింది. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు స్పందించి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి కర్ణాటక నుండి అక్రమ మద్యం నగదు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మదనపల్లె సిద్ధం సభకు సర్వం సన్నద్ధం

ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర–మదనపల్లి రూరల్: మదనపల్లెలో ఏప్రిల్ 2న సిఎం జగన్మోహన్ రెడ్డి పాల్గొన నున్న సిద్ధం సభను, విజయ వంతం చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ పిలుపునిచ్చారు. శనివారం మదనపల్లి లోని బసినికొండ ఎంపీ కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిషార్ అహ మ్మద్ ఇతర నాయకులతో కలసి ఎంపీ మిథున్ రెడ్డి సమీక్షిం చారు. సభా ఏర్పాట్లు, జన సమీకరణ, సౌకర్యాలు, భద్రత తదితర అంశాలపై నేతలతో సుమారు రెండు గంటల పాటు చర్చించారు. ఎంపీ వెంట మదనపల్లె వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర–మదనపల్లె: మదన పల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె ఎం.సి.ఏ విభాగము వారు పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం అల్యూమిని మీట్ ను ఏర్పాటుచేసినారు. కళాశాలలో ఎంసిఏ మొదటి బ్యాచ్ 2004-2007 విద్యార్థులు కళాశాలలో సందడి చేయునట్లు ఆయన అన్నారు. కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది తమ విద్యార్థులు ప్రముఖ ఐటీ కంపెనీలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని, వారితో ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు ప్రేరణ అని అన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో సహ విద్యార్థులకు ఎలా ఉండాలనే విషయాన్నీ విద్యార్థులకు అల్యూమిని విద్యార్థులు వివరించారని, వారు పనిచేస్తున్న కంపెనీలలో ఇంటెర్న్షిప్ ను విద్యార్థులకు ఆఫర్ చేస్తామని అన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎంసిఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్, అలుమ్ని కోఆర్డినేటర్ కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

కిరణ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర– మదనపల్లి రూరల్: ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి మాజీముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. బిజెపి, జనసేన,టిడిపి నేతలు కిరణ్ కుమార్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గా ప్రకటన అనంతరం మొదటి సారి రావడంతో పెద్ద ఎత్తున అభి మానులు, నాయకులు తరలివచ్చారు. చీకల బైలు నుంచి కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ మదన పల్లెకు చేరుకున్నారు. మాజీ ముఖ్య మంత్రిని కలిసిన వారిలో పీలేరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, తంబళ్లపల్లె కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రరెడ్డి, బిజెపి నేత చల్లపల్లి నరసింహారెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కో కన్వీ నర్ గంగారపు రామ దాస్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జంగాల శివరామ్ రాయ ల్, ఎల్లంపల్లి ప్రశాంత్, బండి ఆనంద, విజయ భారతి స్కూల్స్ అధినేత డాక్టర్ సేతు, జర్మన్‌రాజు, సాయిలోకేష్, ఇంకా వందలాది మంది అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవడమే ప్రధాన లక్ష్యం

షాజహాన్ వెంటే కమ్మ సామాజిక వర్గం - రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్

విశాలాంధ్ర–మదనపల్లి: కులాల మధ్య చిచ్చు పెట్టే వారి ఆటలు సాగనివ్వమని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్ అన్నారు. శనివారం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష నివాసం వద్ద కమ్మ సామాజిక వర్గీయులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్ మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గం ఈ వేదిక పైకి రావడం వైసిపి పై ఉన్న వ్యతిరేకత అన్నారు. ఎన్నో ఏళ్ళు గా రాటకొండ ఫ్యామిలీ టిడిపికి విధేయతకు ఉంది వారితో సంప్రదింపులు జరిపి టికెట్ ప్రకటించి ఉంటే బాగుండునని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం కమ్మ సోదరులంతా ఏకమై ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కమ్మ సామాజిక వర్గంతో చర్చలు జరపకుండా టికెట్ అనౌన్స్ చేయడం బాధాకరం. పార్టీ కోసం దెబ్బలు తిని,డబ్బులు, ఆస్తులు పోగొట్టుకొని వారితో కనీసం చర్చలు జరపలేదు. చంద్రబాబు నాయుడు ఆ తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు. గంగారపు నవీన్ చౌదరి మాట్లాడుతూ తమ మద్దతు షాజహాన్ భాషకేనని స్పష్టం చేశారు. ఉమ్మడి షాజహాన్ బాషా తో నడిచి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటామన్నారు. మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్నాదెళ్ల విద్యా సాగర్ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కలిగిన ఏకైక తెలుగు దేశం పార్టీ అన్నారు. తాము కుల మతాలకు అతీతంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సహదేవ నాయుడు, నాదెండ్ల వెంకట శివన్న సెల్ షాప్ శివ, కంచర్ల మల్లికార్జున నాయుడు, ఎం సి టీవీ రవి, నాగూర్ వలి, సంశీర్, కాపు సంఘం జిల్లా నాయకుడు గిరీస్ పాల్గొన్నారు.

50 సంవత్సరాలు నిండిన వారికి 4వేలు పింఛన్

టీడీపీ బీసీ నేతలు రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర

విశాలాంధ్ర–పీలేరు: -50 సంవత్సరాలు నిండిన వారికీ 4వేలు పెన్షన్, -బీసీలకు రక్షణతో పాటు ప్రత్యేక నిధి, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, సూపర్ సిక్స్ పథకాలు, మరెన్నో సంక్షేమ పథకాలు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరుస్తుందని పీలేరు రాష్ట్ర ఈడిగ బీసీ సాధికారిక కార్యదర్శి పురం రామ్మూర్తి మాజీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి సురేంద్రలు పేర్కొన్నారు.రాబోయే ప్రభుత్వం వెనకబడిన తరగతులకు 50 సంవత్సరాలకే నాలుగు వేల రూపాయల పెన్షన్ ప్రత్యేక బీసీ రక్షణ చట్టం బిసి కులాలకు ఆ గత తెలుగుదేశం ప్రభుత్వం లో ఆదరణ పథకం ద్వారా పనిముట్లను అందిస్తామని చంద్రన్న బీమా ద్వారా 10 లక్షల రూపాయలు ఏర్పాటు చేస్తామని బీసీలకు శాశ్విత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని విద్యార్థుల విదేశీ విద్యకు రుణ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన తరగతులను రాజకీయంగా ముందుకు తీసుకురావాలని 34% రాజకీయ రిజర్వేషన్ కల్పించింది కానీ ఎన్నో మాయమాటలు చెప్పి ఏర్పడిన వైఎస్సార్సీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజకీయంగా బీసీలను అణగాదొక్కుతూ 24 పర్సెంట్ కు తగ్గించి అనేక రాజకీయ పదవుల్లో 16 వేల ఎనిమిది వందల పై చిలుకు రాజకీయ పదవులకు దూరం చేసిందని తెలిపారు.ఈ కుట్రపూరితమైన ప్రభుత్వం బీసీలను 300 మందికి పైగా అతి కిరాతకంగా చంపించిందని ఆరోపించారు.బీసీ సబ్ ప్లాన్ ద్వారా అందరికీ 1,50,000 తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నమని పేర్కొన్నారు.ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్లు దారి మళ్లించి వెనుకబడిన తరగతులను వెనక్కి నెట్టేసింది వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని రాబోయే కాలంలో వెనకబడిన తరగతులంతా ఐకమత్యంగా వైసీపీ ని ఓడించి వెనకబడిన తరగతులు అంటే వెనకబడిన వారు కాదు సమాజానికి వెన్నెముక లాంటి వారిని ఈ ఎన్నికల ద్వారా వైసీపీ కి గుణపాఠం తెలపాలని ముక్తాకంఠముగా బీసీ నాయకులు తెలిపారు.

ఆదిత్య కళాశాలలో
టెక్నాలజీ అండ్ ఆడాపబిలిటీ పై అవగాహన

విశాలాంధ్ర–మదనపల్లి: పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో "కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ విభాగా లకు సంబంధించి రెండవ మరియు మూడవ సంవత్సర విద్యా ర్థులకు ప్రస్తుత "సాంకేతికలు మరియు అనుకూలతలు" టెక్నాలజీ అండ్ అడాప్టబిలిటీ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో "450" మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె. సందీప్ కుమార్ రెడ్డి అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, కాగ్నిజెంట్ టక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్ మరియు బ్లాక్ చైన్ టెక్నాలజీస్, రోబోటిక్స్ మరియు వర్చువల్ రియాల్టీ వంటి కొత్త కొత్త టెక్నాలజీలు కంప్యూటర్ సైన్స్ రంగంలో ముందంజలో ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని "ఐటీ "రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చుని ఇలాంటి కొత్త కొత్త టెక్నాలజీల వల్ల" ఐటీ "రంగం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ విధంగా ఉద్యోగ అవకాశాలు పొందాలో వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ రంగంలో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ టెక్నాలజీలను ఉపయోగించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. ఎం. డీ. షఫీ హెడ్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ అండ్ డేటా సైన్స్ వారు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ రంగంలో అభివృద్ధి చెందుతున్న వివిధ కొత్త కొత్త టెక్నాలజీల వల్ల "ఐటీ" రంగం మరింత అభివృద్ధి చెంది ఎన్నో ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఈ టెక్నాలజీస్ వల్ల భవిష్యత్ తరాలకు ముందుకు వెళ్లడానికి ఉపయోగపడుతుందని వివరించారు.

సమ సమాజ స్థాపకులు ఉపాధ్యాయులే

విశాలాంధ్ర–రామసముద్రం: సమ సమాజ స్థాపకులు ఉపాధ్యాయులేనని ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు తెలిపారు రామసముద్రం మండలం వనగానపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 25 ఏళ్ల పాటు వెంకటేష్ రామ సముద్రం మండలంలో పలు పాఠశాలలో పనిచేసినట్లు చెప్పారు. అంకితభావంతో విధులు నిర్వహించి పిల్లల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అతను చేసిన సేవలను కొనియాడారు ఎస్టీయూ శాఖ అతనిని ఘనంగా సత్కరించింది గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయిని కుమారి మండల ఆర్థిక కార్యదర్శి సురేష్ అన్నమయ్య జిల్లా, మండల ఎస్టీయూ నాయకులు అనిల్ కుమార్ ,శంకర్, మహీధర్ రావు, నరసింహులు, చంగల్రాయ చారి,,ప్రకాష్ రెడ్డి, శివ శంకర్, జగన్నాథ్ రెడ్డి ,కేశవకుమార్ , మనోహర, ప్రసాద్, వై.నరసింహులు, మురళి, మధు ,శరన్ ,వెంకటాచలరాజు, రెడ్డప్పనాయక్, రమణ, సుబ్రహ్మణ్యం, హేమలత, విజయరాణి ,నిర్మల ,రెడ్డమ్మ, లావణ్య, సి అర్ పి లు హరి,నాగరాజా, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామానికి చెందిన పడిగాపాటి వెంకటశివారెడ్డితో పాటు సుమారు 30 కుటుంబాలు శనివారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర-గాలివీడు: ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఆదేశాలతో ఎంపిడిఓ శ్రీనువాసులు కొన్ని సూచనలు చేశారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వయో వృద్ధులు మధ్యాహ్నం తరువాత బయట తిరగరాదన్నారు. అత్యవసరమైతే గొడుగు, టోపీ, రుమాలు ధరించి వెళ్లాల న్నారు. ముఖ్యంగా యండలో నుండి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ నీటిని సేవించాలన్నారు. తీవ్రమైన యండలో బయటకు వెళ్ళినప్పుడు తలతిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక కేంద్రానికి తరలించాలన్నారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ : ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - కమలాపురం : పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు పాలి సెట్-2024కు నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఓ ప్రకటన తెలియజేస్తూ శిక్షణకు హాజరై విద్యార్థులకు ఉచిత స్టడీయం ఇవ్వడం జరుగుతుంద న్నారు. పాలిసెట్ లో అధిక మార్పులు సాధించడానికి అనుభవాలైనా అధ్యాపక బృందం శిక్షణ కొనసాగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కొరకు 8500264423.9441124124 గల చరవాణి నెంబర్లకు సంప్రదించాలన్నారు.

క్రైస్తవులకు ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు..

కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈస్టర్ పర్వదినాన్ని (ఆదివారం) పురస్కరించుకుని, కడప జిల్లా, వెలు పల ఉన్న క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములుహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈస్టర్ అనేది పునరుద్ధరణ, ఆశ, ఆనందం, సమయం. ఇది చీకటిపై వెలుగు సాధిం చిన విజయాన్ని, మరణంపై జీవితాన్ని గుర్తుచేస్తుంది. మనం యేసుక్రీస్తు పునరుత్థానాన్ని జరుపుకుంటున్నప్పుడు, ఆయన ఉదహరించిన ప్రేమ, కరుణ, క్షమాపణ స్ఫూర్తిని ఆలింగనం చేద్దాం.

గడప గడపకు గ్యారెంటీలు..మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానఫెస్టోలో భాగంగా గడప గడపకు గ్యారెంటిలు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కడప మాజీ డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ నేత ఆరిపుల్లా పేర్కొన్నారు. విజయవాడలో ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మ్యానఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక వరం లాంటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే 9 గ్యారెంటిలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రాష్ట్రానికి 10 ఏళ్ళ ప్రత్యేక హోదా వెంటనే అమలు చేస్తామన్నారు. ప్రతి పేద మహిళలకు ప్రతి నెల 8,500 ఇచ్చి, ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని, ఇది మహిళలకు భరోసా ఇచ్చే పథకం అన్నారు. రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ, పెట్టుబడి మీద 50 శాతం లాభం తో కొత్త మద్దతు దర కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కనీస వేతనం 400 రూపాయలు ఇచ్చి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్ష ఉద్యోగాలు భర్తీ చేసి, మొట్ట మొదటి సంతకం ఉద్యోగాల మీదే పెడుతున్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్క ఇల్లు నిర్మించి, ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ పెన్షన్ ఇస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

రాయచోటిలో ఎపి పాలిసెట్ 2024 ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఎపి పాలిసెట్ 2024 కొరకు ఏప్రిల్ 1వ తారీఖు నుండి ఏప్రిల్ 26వ తారీఖు వరకు ఉచిత శిక్షణ ఇవ్వబడునని కళాశాల ప్రిన్సిపల్ శివశంకరన్ తెలి పారు. ఉచిత శిక్షణ తీసుకోబోతున్నటు వంటి 10 తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వబడునన్నారు. ఎపి పాలిసెట్ 2024 పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ నెల 27వ తారీఖు నిర్వహించబడు నన్నారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రాయచోటి కేంద్రంగా అప్ పాలిసెట్ నిర్వహిస్తున్నారని, వేరే ప్రాంతాలకు వెళ్లి ఈ ప్రవేశ పరీక్ష వ్రాయవలసిన అవసరం లేదని ప్రభుత్వ పాలిటెక్నిక్, రాయ చోటి ప్రిన్సిపాల్ పి.శివశంకర్ తెలిపారు.పాలిసెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఏప్రిల్ 5వ తేదీ పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకొనుటకు ఉచిత సర్వీసు ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తి గల 10వ తరగతి విద్యార్థులు టెన్త్ క్లాస్ హాల్ టికెట్, ఆధార్ కార్డ్, ఓసీ/బీసీ విద్యార్థులైతే రూ. 400, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులైతే రూ. 100 తీసుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్, రాయిచోటి ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.

బిజెపి పొత్తుల పార్టీలను చిత్తుగా ఓడించండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కేంద్రంలో బిజెపి పదేళ్ల పాలనలో 50 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్ళిందని , రాష్ట్రంలో వైసిపి ఐదేళ్ల పాలనలో 20 ఏళ్ళు వెనక్కి వెళ్లిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ పేర్కొన్నారు, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పది సంవత్సరాలు ప్రత్యేక హోదా గ్యారంటీ. అధికారంలోకి వచ్చిన వెంటనే హోదా అమలు కాంగ్రెస్ చేస్తుందన్నారు. ప్రతి పేద మహిళలకు ప్రతినెల రూ. 8500 లు ఇస్తాం. ఏడాదికి లక్ష రూపాయలు ఇది మహిళలకు భరోసా ఇచ్చే పథకం అని ఆయన చెప్పారు. రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఉంటుందని ఆయన అన్నారు, అలాగే పెట్టుబడి మీద 50 శాతం లాభంతో కొత్త మద్దతు ధర ఉంటుందన్నారు. శనివారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కనీస వేతనం రూ. 400 లు, విద్యార్థులకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.20 లక్షలు ఉద్యోగాలు భర్తీ పై రాహుల్ గాంధీ మొట్ట మొదటి సంతకం ఉద్యోగాల మీదే ఉంటుందన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ పెన్షన్, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.4000 లు పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం, ఈ రాష్ట్ర కోసం వైయస్ షర్మిలా రెడ్డిని ముఖ్యమంత్రి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలకు చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

ముస్లింలకు మ్యానిఫ్యాస్టోలో ఆచరణీయమైనవి మాత్రమే చేర్చాలి : ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ముస్లిం మైనార్టీ లకు సంబంధించిన పథకాలు అమలులో 2024 జరగబోయే ఎన్నికల మ్యానిఫ్యాస్టోలో ఆచరణీయమైనవి వాటికి మాత్రమే చోటు కల్పించాలని రాజకీయ పార్టీలకు జిల్లా అధ్యక్షులు కేసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు 2024 జరగబోయే సాధారణ ఎన్నికల మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు సంబంధించిన వాటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు సబ్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అమలు అయ్యేటట్లు చూడాలన్నారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. ఎండోమెంట్ యాక్ట్ తరహాలో వక్ఫ్ సవరణ చట్టం తీసుకొచ్చి కోట్ల విలువ చేసే ఆస్తులు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. గౌస్, నాయకులు దస్తగిరి, వీరన్న,షామీర్ భాషలు పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా వైసీపీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-గాలివీడు: కుల మతాలకు అతీతంగా సం క్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం వైస్సార్సీపీ ప్రభు త్వం అని బీసీ నాయకులు విజయ భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని గరుగుపల్లి గ్రామంలో మహిళలతో మాట్లాడుతూ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో ముందుకు నడిపించారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్ద పీట వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ఆసరా, అమ్మఒడి, ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేసేలా 30 లక్షలకు పైగా ఇళ్లను మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. నిరుపేద పిల్లలు కూడా ఇంగ్లీష్ మీడియం చదవాలన్న సంకల్పంతో నాడు నేడు కింద బడుల రూపురేఖలు మార్చారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవాలంటే మరొక్కమారు మనమందరం రాష్ట్రంలో జగన్‌ను, నియోజకవర్గంలో శ్రీకాంత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ రెడ్డి, సురేష్,సిద్దయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం సభలో చంద్రబాబుతో భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శని వారం నిర్వహించిన ప్రజాగళం రోడ్‌షోలో కడప పార్లమెంటు (ఎంపీ) టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చంద్రబాబు నాయుడు వరద రాజులరెడ్డి, భూపేష్‌రెడ్డిలను ఉద్దే శించి అనుభవానికి యువనాయకత్వం తోడైతే ప్రజా సమస్యలకు తక్షణం పరిష్కారం లభించడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రసంగించిన సమయంలో సభా ప్రాంగణం ఈలలు, కేకలతో మారుమోగింది. భూపేష్ ను ఉద్దేశించి చంద్రబాబు మాట్లా డిన ప్రతిసారి శ్రేణుల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ప్రజాగళం సభకు ఎర్రగుంట్ల ప్రాంతం నుండి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు.

చంద్రబాబు మోసపూరిత మాటలను నమ్మకండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలం దిగువ గొట్టివీడు గ్రామం రామాపురంలో బీసీ నాయకులు విజయ భాస్కర్ పర్యటించారు. ఈ సందర్భంగా మహిళ లతో మాట్లా డుతూ 2014లో 600 హామీలు ఇచ్చి గద్దనెక్కిన చంద్ర బాబు అందులో కనీసం ఒక్క కహమీ కూడా నెరవేర్చిన పాపాన పోలేదు. ఈరోజు మళ్లీ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని మళ్లీ మోసం చేయడానికి వస్తున్నాడు. కావున ప్రతి ఒక్కరు గమనించి అబద్ధాల చంద్రబాబుని మరొకసారి బుద్ధి చెప్పి హైదరాబాద్ పంపడానికి సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు. పింఛన్ తీసుకోవాలంటే టీడీపీ వాళ్ళు మీటింగులకు పెట్టి సాయంత్రం ఈరోజు కాదు మళ్లీ రేపు రాపోండి పంచాయతీ ఆఫీస్ దగ్గరికి రండి అని చెప్పి వెళ్లిపోయే వాళ్ళు అన్నారు. మరుసటి రోజు ఉదయం నుంచి సా యంత్రం వరకు తాగ డానికి మంచి నీళ్లు కూడా లేకుండా పడి గాపులు కాసి చాలా మందికి వేలిముద్రలు



తీసుకోవడం లేదన్నారు. జగన్ వాలంటీర్ వ్యవస్థను పెట్టి ఉదయం ఐదు గంటలకే తలుపుతట్టి పింఛన్ ఇస్తున్నాడు జగన్మోహన్ రెడ్డి కాబట్టి మేము అందరం కూడా జగన్ మా బిడ్డనే మేము మరొక్క సారి ఎన్నుకుంటామని ముక్తకంఠంతో చెబుతున్న మహిళాలోకం, అవ్వతాతలు మరొక్కసారి చంద్రబాబును ఇంటికి పంపడానికి సిద్ధమయ్యారని విజయభాస్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ రెడ్డి, సురేష్, రామ్ లక్ష్మణ్, రాజా, పలువురు పాల్గొన్నారు.

తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందాం

రాజగుంటపల్లె ఎంపీటీసీ నలుగొండు వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : 2024 ఎన్నికల్లో తిరిగి జగన్ మోహన్‌రెడ్డి విజయం తథ్య మని ఈ విజయాన్ని ఎవరూ ఆపలేరని, పేదలకు చేసిన సంక్షేమ పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష అని ఒంటిమిట్ట మండలం రాజగుంటపల్లె ఎంపీటీసీ నలుగొండు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లా డుతూ సోమవారం అమరనాథ్‌రెడ్డి, మేడా మధుసూదన్‌రెడ్డి, పెన్నా సిమెంట్ అధినేత పుట్టంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, నలుగొండు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాజగుంటపల్లె పంచా యతీలో ఇంటింటికి ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, పదాదిపతులు, కన్వీ నర్లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నలుగొండు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. రాజం పేట ఆకేపాటి అమరనాధరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి 50వేలతో గెలుస్తాడని అలాగే రాజంపేట ఎంపీ అభ్యర్థి లక్ష 50వేలతో గెలుస్తాడని ఆయన జోష్యం చెప్పారు.

ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి -ఇఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించ డానికి ఎన్నికల సిబ్బంది అందరూ కృషి చేయాలని నియో జకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి బి.లీలారాణి కోరారు. అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం అనంతరాజుపేట గ్రామపంచా యతీ పరిధిలోని హార్టికల్చర్ కళాశాల ప్రాంగణంలో ఇఆర్ఓ అధ్వర్యంలో జరిగిన ఎన్నికల శిక్షణ తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఏర్పాట్లు చేయాల న్నారు. ఎన్నికల కంటే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలింగ్ కేంద్రాల సౌకర్యాలను సిద్ధం చేయాలన్నారు. ఓటర్లు ఓటర్ స్లిప్ తో పాటు రేషన్ కార్డు, ఓటర్ కార్డు,ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్,ఎంప్లాయ్ ఐడి కార్డు ఏదైనా ఒకటి గుర్తింపు కార్డుతో వచ్చి ఓటు హక్కును వినియోగిం చుకునే విధంగా చూడాలన్నారు. అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ ఆర్.శివరాముడు, ఆర్‌ఐ రాజశేఖర్, 400 మంది ఎన్నికల సిబ్బంది, రెవెన్యూ స్టాఫ్ తదితరులు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - వల్లూరు : జలో రక్షితి రక్షితః జలని మనం కాపాడితే జలం మనల్ని కాపాడుతుంది. వేసవి కాలంలో దాహాన్ని తీర్చేందుకు వల్లూరు గణేష్‌పురం రహదారి వద్ద రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారుడు రాజోలు వీరారెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. శనివారం వల్లూరు గణేష్ పురం రోడ్డులో గడికోట వెంకట లక్ష్మమ్మ, గడికోట చెన్నా రెడ్డి కుమారుడు కీర్తిశేషులు చెన్నకేశవరెడ్డి జ్ఞాపకార్థం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పరి శ్రమల శాఖ సలహాదారుడు రాజోలు వీరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, బాటసారులు,వాహనదారుల వేసవి కాలంలో దాహం తీర్చేందుకు ఉచిత చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు.

పేదవాడు రెండు సెంట్లు ఇంటి జాగా కోసం ఇక్కట్లు..!

కనికరించని రెవెన్యూ యంత్రాంగం

యంత్రాంగమే భూకబ్జాలకు సహకరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం

మీకెంత మాకెంత అంటున్న సి కొత్తపల్లె రెవెన్యూ గ్రామ వీఆర్వో సర్వేనెంబర్

మేము ఇస్తాం.. మీరు కబ్జా చేయండంటున్న రెవెన్యూ

బద్వేలు సీపీఐ నాయకుల ఘాటు విమర్శ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో సి కొత్తపల్లె రెవెన్యూ గ్రామపొలం వందల ఎకరాలు గురవుతున్న పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం. కబ్జాకు గురైన భూములను సిపిఐ బద్వేల్ పట్టణ సమితి పర్యటించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.వి.వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో రెండు సెంట్లు జాగా కోసం పేదవాడు గుడిసె వేసుకొని నీళ్లు లేకపోయినా కరెంటు లేకపోయినా ఎండకు వానకు మాకు రెండు సెంట్లు జాగా ఉంటే చాలు మహాప్రభు అంటూ సంసారాలు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం కనికరం లేకుండా వాటిని కూల్చివేసి కాల్చివేసి నిరుపేదల కడుపుకొట్టేటువంటి ప్రయత్నం చేస్తూ నిరుపేదలకు రెండు సెంట్లు జాగా ఇవ్వలేని రెవెన్యూ యంత్రాంగం వందలాది ఎకరాలు కోట్ల విలువ చేసే భూములుకబ్జాకు గురవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు. దాని వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి అని పేదవాడి గుడిసెలను హుటాహుటిన పోలీసు యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం కబ్జాదారులతో కలిసి కూల్చి వేయడానికి ఆగ మేఘాల మీద వస్తూ కూల్చివేస్తున్నారు అదే కోట్ల రూపాయల విలు వైన భూములు ఎకరాలు ఎకరాలకు కబ్జా అవు తున్న వారి జోలికి పోవ డం లేదు. సి కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పొలంసర్వేనెంబర్ 54 నుండి 82 వరకు వందల ఎకరాలు కబ్జా చేసి కంచెలు వేసి రేకుల షెడ్లు వేస్తుంటే ఈ రెవెన్యూ యంత్రాంగం ఈ పోలీసు యంత్రాంగం ఎక్కడ దాక్కొని ఉన్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పట్టా లేకపోయినా ఆన్లైన్ లేకపోయినా నకిలీ పట్టాలు సృష్టించి పేదలను ప్రలోభాలకు గురి చేసిదర్జాగా కబ్జా చేస్తా ఉంటే కబ్జాదారులకు రెవెన్యూ కార్యాలయం కొమ్ముకాస్తూ మీకేంటి మాకేంటి అని స్థానిక వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి కనుసన్నలలో వందలాది ఎకరాలు కబ్జాకు గురికావడం వెనక అధికార పార్టీ బలం ఆర్థిక బలమే కారణమని ఆయన అన్నారు తక్షణం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కబ్జాకు గురైన వందల ఎకరాల భూమిని రెవెన్యూ యంత్రాంగం కాపాడాలని లేనిపక్షంలో ఎన్నికల అనంతరం సి కొత్త పల్లె గ్రామ రెవెన్యూ పొలం కాపాడుకోవడం కోసం ప్రత్యేక ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పేదుళ్లపల్లి బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ. డిహెచ్‌పిఎస్ నాయకులు రవణ. యువజన నాయకులు భరత్. పట్టణ నాయకులు నాగసుబ్బయ్య మునగల సుబ్బరాయుడు వెంకటేష్ శీను రవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్, రోశన్న

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రజాగలం కార్యక్రమానికి ప్రొద్దుటూరు పట్టణానికి వచ్చిన సందర్భంగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజ యమ్మ వారి తనయుడు బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోశన్న శనివారం కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న పార్టీ కార్యక్రమాలపై రితీష్, చంద్ర బాబు నాయుడుకు వివరించినట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మరింత ఉధృతంగా ప్రజల మధ్యకు వెళ్లాలని చంద్రబాబు నాయుడు రితీష్‌కు రోశన్నకు సూచిం చినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ ఆరు గ్యారెంటీలు అమలు ద్వారా చేకూరు లబ్ధిని ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. నియోజవర్గ ప్రజల్లో పార్టీ పట్ల సాను కూలత ఉందని ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోవడం ద్వారా నియోజకవర్గంలో బిజెపి ఉమ్మడి అభ్యర్థిబొజ్జ రోశన్న గెలుపుకు మార్గం సుగమం చేసుకోవచ్చునని అలాగే పలు సూచనలు సలహాలు రితీష్‌కు చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. వీరి వెంట కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి తదితరులు వెళ్లారు.

రూ. 5 లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక కమలాపురం చెక్ పోస్ట్ వద్ద అధికారిని సరస్వతి తని ఖీలు నిర్వహించగా ఎటు వంటి పత్రాలు లేని రూ. 5 లక్షల నగదు పట్టుబడినట్లు అధికారిని తెలిపారు. సార్వ త్రిక ఎన్నికలలో తనిఖీలలో భాగంగా కమలా పురం నుండి అనంతపురా నికి చెందిన వెంకట శేషారెడ్డి వద్ద ఎటువంటి ఆధా రాలు లేని రూ.ఐదు లక్షల నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిని సరస్వతి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌ను ఆదా చేయాలి

విశాలాంధ్ర-రామాపురం : విద్యుత్తును ఆదా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కస్తూర్బా బాలి కల పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత అన్నారు. ఎం జె సి ఏపీ బీసీ డబ్ల్యూ ఆర్ఇఐ సొసైటీ ఆదేశాల ప్రకారం ఎనర్జీకన్స్ ర్వేషన్ సంబంధించి విద్యార్థు లకు మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠ శాలలో శనివారం విద్యుత్ ఆదాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనర్జీకన్సర్వేషన్ సంబంధించి విద్యార్థులకు సూచ నలు సలహాలు ఇచ్చారు.ఎస్ఎ రైటింగ్. డ్రాయింగ్ లపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట

విశాలాంధ్ర-రాజంపేట: జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందని వైయస్ఆర్‌సీపీ మహిళా పట్టణ అధ్యక్షురాలు లేబాక సుజాతమ్మ పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మద్దతుగా శనివారం ఆమె ఒకటవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మునాఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లను అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పథకాన్ని మహిళల ద్వారా వర్తింపజేస్తున్నారని, రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు జే.వి కృష్ణ యాదవ్, ముస్లిం నాయకులు ఎస్.ముజఫర్ అహ్మద్, ఎస్.జి ఇనాయతుల్లా, ఆరిఫ్ నాసిర్, షేక్ గౌస్ బాషా, మహబూబ్ ఖాన్, షేక్ హైదర్ బాషా, లేబాక రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించి.. ఉన్మాదుల నుండి రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందాం

సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఇండియా కూటమిని గెలిపించుకొని ఉన్మాదుల నుండి రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందాం అని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయంలో పుల్లంపేట మండల కార్యదర్శి రాజబోయిన సెల్వం కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర వస్తు వుల ధరలు పెరిగిపోయి సామాన్య పేద ప్రజానీకం జీవనం దుర్భరంగా మారిం దన్నారు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు పెరుగుదలకు హద్దే లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా డీజిల్ పెట్రోల్ పై రెండు రూపాయలు, గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించి ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ సహకారంతో రాష్ట్రంలోని కృష్ణపట్టణం పోర్టును, గంగవరం పోర్టును ఆదాని వశం చేసుకున్నారని నిప్పులు చెరిగారు. విశాఖ నగరంలోని మధురవాడ ఐటి సెజ్ లోని రూ- 2600 కోట్ల రూపాయలు విలువచేసే 139 ఎకరాల భూమిని ఎకరా 50 లక్షల రూపాయలు చొప్పున నామమాత్రపు ధరకు డేటా సెంటర్ పేరుతో ఆదాని కొట్టేశారన్నారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్ పార్టీలన్నీ ఉమ్మడిగా ఎన్నికల బరిలో దిగాయన్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణదేవరా, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్, సి నాగమ్మ, జి ఆదినారాయణ, కేశం ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు శంకరయ్య, డిహెచ్ పిఎస్ ఏరియా అధ్యక్షులు ఎం శివయ్య, తదితరులు పాల్గొన్నారు.